గోలకొండ పత్రిక

Estd. 1924 (02021) సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి 19 సంచిక 122 హైదరాబాదు శుక్రవారం 13-5-1966 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందాలు

సంవత్సరానికి	రూ. 27-00
అర సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విదేశాలకు	[illegible]
ఆదివారం మాత్రం	10 పైసలు

మూడు నెలలకు చందా [illegible]

రాష్ట్ర ఆహార సలహా కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మే 12: ముఖ్యమంత్రి నేడు రాష్ట్రస్థాయిలో ఆహార సలహా కమిటీని ఏర్పరచారు. ఈ కమిటీలో 23 మంది అధికారులు అనధికారులుంటారు. ముఖ్యమంత్రి దీనికి చైర్మన్. ఈ కమిటీ కాలపరిమితి ఆరు నెలలు. ఇది రాష్ట్రంలో ఆహార ధాన్యాల సరఫరా పంపకాలయి ప్రభుత్వానికి తగు సలహాలు ఇస్తుంది. ఇది నెలకొకసారి సమావేశమవుతుంది. తొలి సమావేశం జూన్ రెండవ తేదీన జరుగుతుంది. జిల్లాలలో గూడా ఇట్టి జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేయునని ప్రభుత్వం కలెక్టర్లకు ఉత్తర్వు చేసింది.

నేడే సా॥ 3-30కు గొప్ప విడుదల

అత్యుత్తమ హాస్యరస చిత్రం
కన్నులపండువైన నృత్యాలు, ప్రణయనన్నివేశాలు, కడుపుబ్బ నవ్వించే హాస్యాలతో నిండిన అనూన చిత్రం

ది ఫ్యాబ్యులస్ సెనోరిటా

శా: యెస్టెలిటా, రాబర్ట్ క్లార్కే, నెస్టర్ పయ్యా, మార్విన్ కాప్లాన్, రీటా మోరెనో, లియాన్ బిలాస్కా.

అశోక్ — హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

ఒరిస్సా కరువు ప్రాంతాలకు సహాయ పథకం

లోకసభలో కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, మే 12

ఒరిస్సాలో కరువుకు గురైన ప్రాంతాలకు సహాయం చేయుటకూ, వ్యవసాయపు అదను ప్రారంభముకాగానే రైతులు వ్యవసాయ కార్యక్రమాలు కొనసాగించుటకు సహాయం చేయుటకు తాము రూపొందించిన పన్నెండు సూత్రాల పథకాన్ని ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం లోకసభలో నిన్న వివరించారు.

ఈ సహాయ కార్యక్రమం అమలు కుంటుపడకుండా కావల్సినన్ని సొమ్మును ఇవ్వగలమని ఆర్థిక మంత్రి ఇచ్చిన హామీని కూడా సభవారికి మంత్రి చెప్పారు.

శ్రీ శివన్ పట్నాయక్ ప్రభృతుల వాదనలకు సమాధానమిస్తూ మంత్రి ఈ విషయాలను సభలో వివరించారు.

కరువుకు గురయిన ప్రాంతాలకు కేంద్రం మైదాను తరలిస్తున్నదనీ, దానిని చౌకధరలకు ప్రజలకు విక్రయిస్తారనీ చెప్పారు.

వానలు కురిసి వ్యవసాయం పనులు ప్రారంభంకాగానే రైతులకు విత్తనాలూ, వ్యవసాయ ఖర్చులకు అప్పులూ, ఎడ్లు, ట్రాక్టర్లూ అందేటట్లు చేస్తారు.

ఒరిస్సాలో కరువు ప్రమాదాన్ని ప్రభుత్వం గమనించక నిద్రపోయిందన్న వాదాన్ని వీరు ఖండించారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ పట్నాయక్ ఒరిస్సా కరువు మానవసృష్టి అన్నారు. ఇప్పటి ఒరిస్సా కరువు 1943 సంవత్సరంలో వచ్చినదానికంటే కరువును తలపించే దేమన్నదన్నారు. ఆకలివల్ల 500 మంది మరణించారన్న వార్తలోని నిజానిజాలను తెలుసుకొనుటకు పార్లమెంటరీ విచారణ కమిటీని నియమించాలన్నారు.

కరువు పరిస్థితులవల్ల ఏర్పడిన పరిస్థితి దక్కపెట్టుటలో ప్రభుత్వము విఫలమైనదన్న విషయాన్ని విచారించుటకు ఒక కమిటీని వేయాలని డా॥ మోహన్ మాలవీయ సూచించారు.

ఒరిస్సాలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని ప్రజాసోషలిస్టు నాయకులు శ్రీ ద్వివేది సూచించారు. ఒరిస్సా పరిస్థితుల విషయంలో కేంద్రం చర్య నిరాశపరిచినదని సభ్యులైన పార్టీ సభ్యులు శ్రీ పి. కె. దేవ్ అన్నారు.

కమ్యూనిస్టు (మితవాద) పక్ష నాయకులు ప్రొఫెసర్ హీరెన్ ముఖర్జీ ఉద్రేకంతో ప్రసంగించారు. రష్యా విప్లవంవంటి పరిస్థితి భారతదేశములోనూ వస్తుందనీ, ఆకలికి కోపానికి ఉన్న తేడా అతి స్వల్పమనీ ప్రభుత్వం గమనించాలనీ హెచ్చరించారు.

ఈమధ్య ఒరిస్సావెళ్ళి కూడా కరువు గురయిన ప్రాంతాలకు మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వెళ్ళకపోయిన శ్రీ యస్. యం. కేవర్డీ మంత్రిని విమర్శించారు.

ఢిల్లీలో ఇద్దరు విలేఖరులపయి పోలీసుల దౌర్జన్యం

రాజ్యసభలో ఖాంగ్రెసు సభ్యుని ఫిర్యాదు

న్యూఢిల్లీ, మే 12

ఈనెల 7వ తేదీన ఢిల్లీలో ప్లానింగ్ కమిషనుకు చెందిన యిద్దరు విలేఖరులను పోలీసులు నిర్బంధించి కొట్టారని ఈ విషయంలో హోంశాఖామంత్రి ప్రకటన చేయాలని శ్రీ చంద్రశేఖర్ (కాం) నేడు రాజ్యసభలో డిమాండు చేశారు.

ఈవిలేఖరులలో ఒకరను ఇంగ్లీషు పత్రికకు చెందినవాడు. పోలీసులు వీరిద్దరికి ఒక రాత్రి మొత్తం లాకప్‌లో పెట్టారు. పోలీసులు వారి గుర్తింపు కార్డులను కూడా లాక్కున్నారనీ; పోలీసులు వారిని చెంపమీద కొట్టారని ఆయన చెప్పారు.

....

నర్సరావుపేటలో నీటి ఎద్దడి

హైదరాబాద్, మే 12

నర్సరావుపేటలోనుంచినీటికొరత గలదు. రాష్ట్ర ప్రభుత్వం నాగార్జున సాగర్ నుండి వాటర్ ట్యాంకర్ల పంపుటకు ప్రయత్నిస్తున్నది.

అండన్‌లో ఫిజో

న్యూఢిల్లీ, మే 12

విదేశీ నాగుల వాయకుడు ఫిజో కనుచూపుమేరకాలంలో లండన్ నుంచి భారతదేశానికి తిరిగివచ్చే సూచనలేమీ కనిపించటంలేదని మొదలు కూలిన వాగ జాతి సంఘానికి చెందినవర్గాలు తెలుపుతున్నాయి. ఫిజో ప్రస్తుతము లండన్‌లో ఉన్న సంగతి పాఠకులకు విదితమే.

అమధ్య భారత ప్రభుత్వానికీ- అతడికీ మధ్య జరిగిన చర్చలితముగా కొందరు అతడ్ని భారత దేశానికి తిన కురావటానికి ప్రయత్నము వయ వారతో విఫలమైనట్లేనని దురువడుతున్నది. అజ్ఞాత నాగా విదేశీయులు శ్రీమతి ఇందిరా గాంధీతో జరిపిన చర్చలు విఫలమవటం, అస్సాం రయిళ్ళలో ప్రేలుళ్ళు, రైలు గూడాలు, భారతదేశం నుంచి మైథిల్ స్కాట్ బహిష్కరణ, శాంతి సంఘం కదలనటం ఇవన్నీ ఫిజో భారతదేశానికి వచ్చే అవకాశాన్ని తగ్గించాయని భావించబడుతున్నది.

లండన్‌లో ఫిజో నాగాభూమిలో మధ్యకుడుగా కొన్ని అంతర్జాతీయ దౌత్య వర్గాలలో ముఖ్యంగా భారతదేశానికి వ్యతిరేకులయిన వారితో సంప్రదింపులు జరుపుతున్నాడని, అద్భుతమంచి చేరిన వార్తలు తెలుపుతున్నాయి. తనకు తాను స్వయంగా కిరీటధారణ జరుపుకొన్న అతడ్ని ఎవరెవరు గుర్తించారో తెలుసుకోటానికి భారత ప్రభుత్వము కిరీడిస్తున్నది. (యు.పి.ఎస్)

మంత్రుల ఆల్పాహారవిందు ఏర్పాట్లకు రైలుఆపివేత

రాజ్యసభలో పలువురు సభ్యుల ఫిర్యాదు

న్యూఢిల్లీ, మే 12

ఒక కేంద్రమంత్రి, మరొక మహారాష్ట్రమంత్రికి అల్పాహారపు విందుఏర్పాట్లకొరకు కల్యాణ్ రైల్వేస్టేషన్‌లో 10 నిమిషాల పాటు రైలునుఆపివుంచి ప్రయాణీకులకు ఇబ్బంది గలిగించిన విషయంపై రాజ్యసభలో కొందరు సభ్యులు ఫిర్యాదుచేశారు.

సివిల్ తొమ్మిదవతేదీన జాంబేపూవా దక్కన్ ఎక్స్‌ప్రెస్ రైలును కల్యాణ్‌లో ఆపినమాట వాస్తవమేనని, మంత్రులకు అల్పాహారాలు రిఫ్రెషుమెంటు రూంనుండి రావటం ఆలస్యమైనదని, అందుచేత రైలు ఆపారని రైల్వేల ఉపమంత్రి డా. రాంసుభాగ్ సింగ్ సమాధానము చెప్పారు. ఉపమంత్రులో మహారాష్ట్రమంత్రి డా. రఫిక్ జకారియా ఒకరని కూడా శ్రీ సింగ్ చెప్పారు.

ఇటువంటి సంఘటనలు ఇకముందు జరుగకుండా జాగ్రత్తపడ తామని కూడా ఉపమంత్రి చెప్పారు.

వారితోఉన్న కేంద్రమంత్రి కూడా ఎవరో చెప్పుమని శ్రీ జాబూభాయి పీవాయ్ పట్టుబట్టారు. రైలులో సాంఘిక-విద్యుత్శక్తి శాఖ ఉపమంత్రితోపాటు పలువురు ప్రయాణీకులున్నారని ఉపమంత్రి సమాధానము చెప్పారు.

రైలుఆపటానికి కేంద్ర ఉపమంత్రి ఎంతవరకు కారకులు అని ప్రశ్నించగా రైల్వేమంత్రి శ్రీ పాటిల్ కలగజేసుకొని, అల్పాహారంలో వీరు పాల్గొనవలసియుండినప్పుడు గాని రైలు ఆపటంలో భాగం పంచుకోలేదు అన్నారు.

రైలుఆపినమహారాష్ట్రమంత్రి పశ్చాత్తాపాన్ని ప్రకటించారా అని శ్రీ జాజపాయ్ అడుగగా గౌరవనీయులైన వ్యక్తులకొరకు రైళ్ళు ఆగకూడదని ఆజ్ఞలున్నాయనీ, రైళ్ళేలు పాటిస్తున్నాయనీ తెలుపుతూ, మహారాష్ట్రమంత్రి పశ్చాత్తాపాన్ని ప్రకటించలేదని మంత్రి చెప్పారు.

పి.యల్. 480 నిధుల ఖర్చు వల్ల ద్రవ్యోల్బణ ప్రమాదం

భారత-అమెరికా ఫౌండేషన్‌వల్ల ఈ ప్రమాదం తగ్గుతుందని రాజ్యసభలో ఆర్థికమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 12

త్వరలో ఏర్పడనున్న భారత-అమెరికా ఫౌండేషన్‌లో లోపాలేవీ లేవని ఆర్థికమంత్రి శ్రీ చౌధరి రాజ్యసభలో చెప్పారు.

పి.యల్. 480 క్రింద అమెరికాకు భారతదేశంలో నిల్వ ఉన్న సొమ్మును వారు ఖర్చుచేస్తే అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుందని, అందుచేత ఆ సొమ్మును విజ్ఞానాభివృద్ధికి ఖర్చుచేయటము ఉచితమని, ఫౌండేషన్ ఇందుకు కృషిచేస్తుంది గనుక అది ఉత్తమమైనదని మంత్రి చెప్పారు.

ఫౌండేషన్ ద్రవ్యోల్బణానికి దారితీయకపోవటమేగాక, అది ఉత్తమ ఆశయ సాధనకు తోడ్పడుతుందన్నారు

భయిసాన్సులిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఈ విషయాన్ని వివరించారు.

ఆదాయాలు, వేతనాలు, ఉత్పత్తి ఇటివి వివరంగా పరిశీలించాలన్నారు. ఒక వ్యక్తి తీసుకొనే వేతనం అతడు చేసే ఉత్పత్తికి తగినంతగా ఉన్నదా లేదా అని పరిశీలించాలన్నారు. ప్రస్తుతం వాటికొంటికగిన సమస్యయేం లేదుగనుక వాటిని పరిశీలించాలని చెబుతూ, ఈ పరిశీలనకు శాలంపట్టి వాదరా లేదన్నారు.

విదేశాలనుండి తెప్పించుకొనే అవసరాలు వీలయినంత తక్కువగా ఉండాలని శ్రీ చౌధరి చెప్పారు.

దేశాభివృద్ధికి మన కృషితోపాటు, విదేశీ సహాయం కూడా తోడ్పడిన విషయాన్ని మరువరాదన్నారు.

అప్పిచ్చే దేశాలు దయదలచి ఇవ్వటంలేనీ, వాటిని తిరిగి చెల్లించటం, తమవద్దనే ఆ సొమ్ముతో సరుకులు కొనటం వంటి పరతులను విధిస్తున్నాయన్నారు.

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశమన్నారు. అందుచేత ఈ దశలో విదేశీ సహాయావసరం పెరిగిందన్నారు. అభివృద్ధిలో ఒక దశకు చేరిన తర్వాత మనకు అవసరమయ్యే ఆర్థిక సహాయం క్రమంగా తగ్గుతుందని శ్రీ చౌధరి చెప్పారు.

మనం తిరిగి విదేశీ అప్పును తీసికొనే విదేశీ సహాయం తగ్గిపోతుంది. ఇతర దేశాలు మనకు అప్పులు ఇవ్వటంలేదనీ, మనకు సహాయం తగ్గిపోతుందనీ కొందరు సభ్యులు నిందించటం సమంజసమేనా? మీద ఆధారపడటమే లేదనీ తమను నిందించవలసినదే అన్నారు.

(వివరం పేజీ చూడుడు)

పాలనా వ్యవస్థలో సాంకేతిక నిపుణులకు శాస్త్రజ్ఞులకు స్థానం

ఇవ్వాలని ప్రధాని శ్రీమతి ఇందిర విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12

పరిపాలనా వ్యవస్థలో సాంకేతిక నిపుణులు, శాస్త్రజ్ఞులు ప్రవేశించి దేశ సాంకేతికాభివృద్ధికోసం పాటుపడే నిమిత్తం వివిధ రాజకీయ పార్టీలు, వచ్చే ఎన్నికల్లో సాంకేతిక నిపుణులను, శాస్త్రజ్ఞులను ఎన్నికల్లో నిలబెట్టాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ భారత పార్లమెంటరీ శాస్త్రీయ కమిటీ కృషియ పార్టీక సమావేశానికి ప్రధాన మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఆ సందర్భంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పైవిధంగా వెలిబుచ్చుతూ దేశం ఈ ప్రయోగంవల్ల ప్రయోజనం పొందగలదని అన్నారు.

ప్రస్తుతం పరిపాలనా శాఖలలో అవసరంగా అధికారుల నిర్ణయాలు తీసుకోవడం చేయవుండవలసి వస్తున్నది. నిపుణులైన అధికారులు ఆయా శాఖలలో వున్నప్పుడు అవసరమైన నిర్ణయాలు తీసుకోడానికి ఇబ్బంది వుండదు. అందువల్ల పారిశ్రామిక అభివృద్ధి కార్యాలే మనిలాంటి సంస్థలను పరిపాలనా అనుభవమున్న అధికారులకు శాశ్వతంగా వహించారు

సాంకేతిక నిపుణులకు అప్పగించాలని ప్రధాని కోరారు.

బ్రిటన్, రష్యాలమాదిరి భారతదేశం కూడా తన మంత్రివర్గంలో, పార్లమెంటులో సాంకేతిక నిపుణులకు శాస్త్రజ్ఞులకు స్థానమివ్వాలని అప్పుడే దేశం సత్వరాభివృద్ధి కాగలదని ప్రధాని నిర్ధారించారు.

శాస్త్రజ్ఞులకు ప్రోత్సాహకరమైన వేతనాలు ఇవ్వవలసిన అవసరాన్ని అమెరికాలోలాగే ఒక శాస్త్రజ్ఞునికి సివిల్ ఆఫీసర్‌తోసమానముగా తీరం ఇవ్వడం తనకు అశ్చర్యం కలిగించిందని అన్నారు.

ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుసేన్ సమావేశానికి అధ్యక్షత వహించారు

తన ప్రకటనకు ఎవరి ఆమోదం పొందలేదని శ్రీ మెహతా జవాబు

న్యూఢిల్లీ, మే 12

రేపు పార్లమెంటులో తాను చేయబోయే ప్రకటనను మొదట ప్రధానమంత్రికి అధ్యక్షులకి చూపడముగాని అమెరికన్ ప్రభుత్వం ఆమోదం పొందిగాని చేయడంలేదని నేడు లోకసభలో ప్రణాళికాశాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా ఖండించారు.

నిన్న లోకసభలో ప్రతిపక్షసభ్యులు శ్రీ మెహతాపై చేసిన ఆరోపణలకు ఆయన జవాబిచ్చారు

తాను భారత ప్రధానికి, మంత్రివర్గానికి అమెరికావారంటున్న విషయాలను తెలియజేసినతరువాతనే పార్లమెంటుకు నివేదిక సమర్పిస్తున్నానని ప్రత్యేకించి అమెరికన్ ఆమోదాన్ని పొందనవసరము లేదని శ్రీ మెహతా చెప్పారు.

ఉత్తర ప్రదేశ్‌లో గెహరాడాలో ఉద్యమం

లక్నో, మే 12

సంయుక్త సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు కలసి జరుగుతున్న గెహరాడాలో ఉద్యమం నడుపుతున్నారు.

నిన్న శాసన సభ్యులు భవనంముందు చేరి సభ్యులను అడ్డగించిన నేరానికి ఈ పార్టీలకు చెందిన 187 మందిని పోలీసు అరెస్టు చేశారు.

భారత-పాకిస్తాన్ వైరుధ్యం

హిందూ, ముస్లిం ద్వేషమే ఈమధ్య జరిగిన సంఘర్షణకు కారణమని అమెరికా రక్షణ మంత్రి

వాషింగ్టన్, మే 12

గతసంవత్సరం ప్రజ్వరించిన భారత-పాకిస్తాన్ సంఘర్షణకు అమెరికా ఉభయ దేశాలకు అయుధ సహాయం చేయటం కారణంగా దని, పైగా అదిసంఘర్షణను ఆపుటకు తోడ్పడిందనీ అమెరికా రక్షణ మంత్రి మాక్‌నమారా అన్నారు.

సెనేట్ విదేశీ సంబంధాల సంఘంలో వర్ణించిస్తూ వీరి విషయం చెప్పారు-

ఈ విషయాన్ని చెబుతూ, భారత-పాకిస్తాన్ వివాదానికి హిందూ, ముస్లిం వైమనస్యమే కారణము పాకిస్తాన్ వాదాన్ని వీరు వివరించారు. దేశ విభజన సందర్భములో సంభవించిన మతకలహాలను తమ వాదానికి బలపరుచుగా మాక్ నమారా ఉటంకించారు- భారత- పాకిస్తాన్ వైరుధ్యానికి అమెరికా పాకిస్తాన్‌కు అయుధాలివ్వడానికి ఆధారము లేదన్నారు-

అమెరికా ఆయుధ సహాయాన్ని పొందుతున్న దేశాల లిస్టును ఒకటి తొలుత పాకిస్తాన్‌ను ఆధ్యక్షులు బుల్ ప్రయిట్ సలహాపై తొలగించారు, కమ్యూనిస్టులపయి పోరాడే సైన్యాలిస్టునుండి కూడా పేరు తొలగించారు.

తాని లోగడచేసిన వర్ణనంగాలలో నిరీక్షియాలను ఒప్పుకొన్నారు. మూడున్నర మిలియన్ డాలర్లు ఖర్చుతో అయుధాలతో సేనను ఆధునికీకరించ ఖర్చుతో పూర్తిగా చెప్పారు.

ఇందులో పాకిస్తాన్ సైనిక బలం చేరివుంటా అని పుల్ బ్రైట్ కడుగగా లేదని మాక్‌నమారా చెప్పారు. భారత సైన్యం కూడా లేదని చెప్పారు.

కోసిగిన్-నాజర్ సంప్రదింపులు

కైరో, మే 12

రష్యా ప్రధాని కోసిగిన్, అధ్యక్షులు నాజర్ తో సంప్రదింపులు ప్రారంభించారు. వారేయే విషయాలను చర్చిస్తున్నదీ తెలియటం లేదు.

సోవియట్ ప్రధాని వారంరోజుల పాటు పర్యటించటానికి రావటాన్ని బట్టి మధ్యప్రాచ్య వ్యవహారాల మీద ప్రాముఖ్యత ఆధిక్యంగా వుందని భావించవలసివస్తున్నది.

నాల్గో ప్రణాళికలో సిమెంటు పరిశ్రమకు తగు ప్రోత్సాహం

రాజ్యసభలో శ్రీ మిశ్రా వివరణ

న్యూఢిల్లీ, మే 12

ప్రస్తుతము సిమెంటు ధర పెరగలేదని, ప్రభుత్వం సిమెంటు ఉత్పత్తి అవసరం వ్యవహారాలనుజాగ్రత్తగానే పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో పరిశ్రమలశాఖా స్టేట్ మంత్రి శ్రీ మిశ్రా చెల్లడించారు.

సిమెంటు కంటోళ్లు తొలగించేముందు సిమెంటు అధిక ధరవల్ల వచ్చే అదనపు ఆదాయాన్ని సిమెంటు పరిశ్రమ విస్తరణకు వినియోగించగలమనే హామీని సిమెంటు ఉత్పత్తిదారులు పాటించక తప్పదని శ్రీ యం. యం. ధారియాకు మంత్రి చెప్పారు.

1966-67 సం॥ కానికిగాను సిమెంటు పరిశ్రమ విస్తరణకుగాను ప్రభుత్వం విదేశ మారక ద్రవ్యాన్ని సమకూర్చిందని శ్రీ మిశ్రా చెప్పడంలేదు.

వాల్గో ప్రణాళికా కాలంలో సిమెంటు ఉత్పత్తి అంచనా 250 లక్షల టన్నులు. ప్రస్తుతం కర్మాగారాలనుండి 120 లక్షల టన్నుల సిమెంటుఉత్పత్తి కాగల అవకాశాలువున్నాయి ఇప్పుడు 100 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతున్నది,

వాల్గో ప్రణాళికా మొదటిసంవత్సరంలో సిమెంటు పరిశ్రమ విస్తరణకు ప్రభుత్వం అత్యధికంగా ప్రోత్సాహమివ్వడానికి నిర్ణయించిందని అయన చెప్పారు.

8 వ సంయుక్త వారం



బసంత్ హైదరాబాద్

అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు 3-30, 6-00, 9-30

రామా వరంగల్

విక్టర్ ప్యాలెస్ నిజామాబాద్

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పించు విజయబముంపెక్చరిపిక్చర్స్ వారి

నవరాత్రి

-నవయుగ

అందలతారలు శ్రీ నటనస్టంట్ మాస్టర్ ఆనంద్ మల్లయుద్ధాలు..అద్భుతమైన కరుసాములు చూసి తరించి!



రీగల్ హైదరాబాద్ ఆటలు: 8-00, 6-30 9-8

రహత్ ముషీరాబాద్ ఆటలు: 8-00, 6-30, 9-30

—ఉషా ఫిలిమ్స్ రిలీజ్

నేడే గొప్ప విడుదల

మ్యాటినీతో ప్రారంభం

పాక్ ప్రచారాన్ని ఎదుర్కోవాలి: పద్మశ్రీ మహమ్మద్ దీన్ సంకల్పం

న్యూఢిల్లీ, మే 12

పరిహద్దులోని ప్రజలతో కలిసి దేశ సేవచేస్తూ దేశ రక్షణా బాధ్యతకు అంకితంకావాలని జాతనుద్దేశించుకున్నానని పద్మశ్రీ మహమ్మద్ దీన్ చెప్పాడు.

కాశ్మీర్‌లో పాకిస్తాని దుండగులు అడుగుపెట్టిన వార్తను తొలిగా ప్రభుత్వానికి తెలియపరచిన శ్రీమహమ్మద్ దీన్ ప్రదర్శించిన అపూర్వసాహసాన్ని భారత రాష్ట్రపతి పద్మశ్రీ బిరుదమిచ్చి గౌరవించిన విషయం పాఠకులకు విదితమే

నిర్బంధ సేవకి సమీపంగా కాశ్మీర్ లోయలోని ఆతుంగుల ప్రాంతాలలో విహరించే గుజ్జారుకు చెందిన శ్రీ మహమ్మద్ దీన్, ఆ ప్రాంతంలో శత్రుగూఢచారులు తెరమరుగునుండి గాలిస్తున్న భారత ప్రతికూల వచారాన్ని అరికట్టాలి, భారత్ ప్రతికూలశక్తులిచ్చే ప్రలోభం చేయటానికి నడుం కట్టాడు రోడ్డు రవాణా, వార్తా సౌకర్యాలు సరిగా లేని ఆ ప్రాంతాలలోని ప్రజల ఆ మాయకత్వాన్ని, నిరక్షరాస్యతను ఊతగాగొని, వారిని భారత దేశముపై ప్రయోగించటానికిగాను జాతి విరుద్ధ శక్తులు, శత్రు గూఢచారులు వలలు పన్నుతున్నారని, తువలిని తెగ వాడకూటానికి అవకాశ ప్రజలలో చైతన్యము కల్గించటం ప్రథమ కర్తవ్యమని పద్మశ్రీ దీన్ తెలిపాడు.

పద్మశ్రీ మహమ్మద్ దీన్‌కు సభలలో మాట్లాడుటమన్నా సమావేశాలలో పాల్గొనుటమన్నా కొత్త వారితో మనుగుగా వర్తించటమన్నా తెగని సిగ్గు, పట్టణాలలోకంటే తన పల్లె గ్రామాలలో నివసించటమే తనకిష్టమని చెప్పాడాయన. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన గౌరవార్థం ఏర్పరచిన ప్రత్యేక సభలో భారతదేశంలోని గుజ్జార్ సభ్యులు జరుపుకరించిన టార్చిబేరర్ రేడియోను ముద్దుపెట్టుకొని, పాకిస్తాన్ దుండగులు కాశ్మీర్‌లో ప్రవేశించినపుడు తమవెంట కైనీస్ టార్చిబేరర్లను తెచ్చారని, కాశ్మీర్ లోయలోని గ్రామీణ ప్రజలను వశపర్చుకోటానికి వాటిని ఎరగా ఉపయోగించచూచారని, వారి ప్రజలు ఆ బహుమానాన్ని స్వీకరించటానికి తిరస్కరించారని పద్మశ్రీ మొహమ్మద్ దీన్ తెల్లడించారు.

(యు. పి. యస్)

--

శ్రీ మదార్ రెడ్డి వసతిగృహం వార్షికోత్సవము

అనుగ్గల్, మే 12

ఇటీవల శ్రీ మదార్ రెడ్డి వసతిగృహము ఆవరణలో శ్రీ యల్. వెంకట రెడ్డి అధ్యక్షులు (వంశాయత్ సమితి బ్లాక్ అనుగల్లు) అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీ వీరారెడ్డిగారు అతిథులకు స్వాగతము పలికిరి. శ్రీ మోహన్ రెడ్డి గారు డిప్టివార్డన్ హాస్టల్ నివేదికను చదివి వినిపించిరి 8 సం॥ నుండి దినదినాభివృద్ధిచెందుచున్న హాస్టల్ కార్యకలాపములను ఆదాయ వ్యయ పట్టికలను సమర్పించిరి

శ్రీ కె.కె రెడ్డి చేర్యాల్ జిల్లా పరిషత్తు ప్రారంభోపన్యాసములో ఇట్టి హాస్టల్ కార్యకలాపములు ప్రభుత్వమునుండి ఎంతటి సహాయ సహకారము లేకుండ ఇంతఅదర్శ వంతముగ నిర్వహించుచున్న గ్రామపెద్దలకు కృతజ్ఞత తెలిపి దీనికంతయు గ్రామపెద్దలు ఐక్యమత్యముగ ఉండి నిర్మాణ కార్యకలాపములు చేపట్టిన శ్రీ యస్. కృష్ణారెడ్డి సరుపంచుగారే వని పక్షి సంవత్సరం తప్పక ఇట్టి హాస్టలు నకు ప్రభుత్వసహాయంవచ్చునట్లు ప్రయత్నించగలనని హామి నొసగిరి.

శ్రీ సుబ్రహ్మణ్యంఎం ఎల్ సి గారు గ్రంథాలయ పాముఖ్యమును తెలియపరుచుతు తెలంగాణ రాజకీయాలు శ్రీ మాడపాటి హనుమంతరావుపంతులు గారి మార్గదర్శకత్వంలో ఎలా పురోభివృద్ధిచెందినది తెలియపరచుతు విద్యార్థులు రాజకీయాలు తెలుసుకొన వలయునుకాని వాటిలో పాల్గొనవద్దని హెచ్చరించిరి అనంతగల్లు గ్రామ పంచాయతి ఈసంవత్సరం ప్రథమబహుమతి లభించినదంటే మీలాటి గ్రామ పంచాయతి పెద్దలుచేయుచున్న కృషి యే కారణము.

శ్రీ రామకృష్ణారెడ్డి ప్రెసిడెంట్ పి.ఎస్. బ్లాక్ మహబూబ్‌నగరు గారు వచ్చే సం॥ ఇట్టిహాస్టల్ నందు తప్పక హరిజనవిద్యార్థులను చేర్చుకొనవలయునని, ప్రభుత్వమునుండి సహాయము లభించుచున్న ఒకవిద్యార్థికి నేను స్వయముగా అయిదు రూపాయలు భరించగలనని వాగ్దానమొసగిరి.

శ్రీ ఎల్. వెంకట్ రెడ్డిగారు శ్రీ బ్లాక్ డవలప్ మెంట్ ఆఫీసరుగారు, శ్రీ మేనేజర్ గారు, శ్రీ యస్. ఇ గారు కూడా ఉపన్యసించి,

శ్రీ గోపాల్ రెడ్డిగారు కృతజ్ఞత తెలిపిరి.

శాలివాహనశకము వంగ
వైశాఖ కృష్ణ అష్టమి
ఉ 6-54 ధనిష్ఠ ఉ 11 31
సాయ 6-36 మొ: 8 24 వరకు
(శాలివాహనశకము : 18-2-1888)
13 5-1966 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

13 మే 1966 శుక్రవారం

భయంకర అగ్ని ప్రమాదాలు

—(o)—

"నిన్న మధ్యాహ్నం కృష్ణలంకలో విలయ విహారంచేసి చాదాపు 400 గృహాలను భస్మీభూతం చేసిన అగ్నిజ్వాలలు పూర్తిగా చల్లారినవో లేదో, నేటి ఉదయము తిరిగి 11 గంటలకు కృష్ణలంక భ్రమరాంబాపురంలో జ్వాలలు మిన్నెత్తుగా ఎగసి, చాదాపు రెండు గంటల సేపు అప్రతిహతంగా విజృంభించేసరికి పట్టణ ప్రజలలో మళ్ళీ తివ్ర భయాందోళనతో కూడిన వాతావరణం నెలకొన్నది. విజయవాడ చరిత్రలో మున్నెన్నడూ కనివినీ ఎరుగని ఈ భయంకర అగ్ని ప్రమాదాలలో సుమారు మూడువేల పూరిళ్ళు పెంకుటిళ్ళు బూడిదగా మారిపోయాయి. ఇద్దరు పిల్లలతో సహా మొత్తం 13 మంది అగ్నిజ్వాలలకు ఆహుతైనారు. మంటలలో ఒళ్ళుకాలి అనేకులు గాయపడ్డారు."

విజయవాడలో బుధవారం వారు జరిగిన ప్రమాదాలపై అర్ధప్రభ విలేఖరి కథనం.

బుధవారం నాడు అగ్ని ప్రమాదాలు ఒక్క విజయవాడలోనే గాక, గుంటూరు జిల్లా సంగం జాగర్లమూడి, దుగ్గిరాల, చిలకలూరిపేట, కొలకలూరు, నందివెలుగు, కృష్ణా జిల్లాలోని పెనమలూరు, పామర్రు, కర్నూలు జిల్లా మార్కాపురం సమీప ప్రాంతాలలోనూ అగ్ని ప్రమాదాలు జరిగినట్లు, విపరీత ప్రాణ, ధన నష్టాలు జరిగినట్లూ వార్తలందుతున్నాయి.

విజయవాడ కృష్ణలంకలో 4 5 యిండ్లు, పెనమలూరులో 8.5 ఇండ్లు, పామర్రులో 800 యిండ్లు దుగ్గిరాలలో 200 యిండ్లు నందివెలుగులో 600 ఇండ్లు ఆహుతైనట్లు, వేలాది ప్రజలు నిర్వాసితులైనట్లు తెలియవస్తున్నది.

ఇంతటి ఘోరమైన అగ్ని ప్రమాదాలు కనివినీ ఎరుగమని అంటున్నారు.

ముఖ్యంగా విజయవాడ నగరంలో అగ్నిప్రమాదాలు ప్రతి సంవత్సరం వేసవిలో జరుగుతూనే వున్నాయి. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తగిన రక్షణ చర్యలు ముందుగా తీసుకొనగలిగివుంటే ఈ ప్రమాదాలను కొంతవరకైనా నివారించ వీలయ్యేదేమో.

అనుకోకుండా ఇంత విస్తృతంగా అగ్నిప్రమాదాలు జరుగుటచేత ఉన్న అగ్నిమాపక యంత్రాలు కూడా ఎటూ చాలకుండా అయిపోయాయి. ఉదాహరణకు విజయవాడలోని విజయా టాకీసు వద్ద అగ్ని ప్రమాదం జరిగితే, అచ్చటికి ఒక్క అగ్నిమాపక యంత్రం మాత్రమే రాగలిగినదట. అది తెచ్చిన నీరు పది నిముషాలలో అయిపోగా, ఇక నీరు లభ్యంకాక, అగ్నిమాపక దళం వారు ఏమీ చేయలేకపోయారని వార్త.

కృష్ణానది చేరువనున్న విజయవాడలోనే అగ్ని నార్పుటకు నీరుకరువైతే ఇక ఇతర ప్రాంతాల స్థితిని గూర్చి విచారించనవసరం లేదు.

ఈ విపాదానుభవం తరువాతనైనా ప్రభుత్వం అగ్ని మాపక యంత్రాలను తగినంత మేరకు పెంచటం అవసరం. ముఖ్యంగా విజయవాడ నగరంలో ఇట్టి ఏర్పాటు చేయుటే గాక, అగ్నిమాపక దళాలకు వలసిన నీటిని కీలక కేంద్రాలలో నిల్వచేయుటకు తగిన చర్యలు తీసికొనుట ఉచితము.

తక్కువ ఎత్తుండే జాటి యాకు పాకలు వడగాల్పులు తోలే మండువేసవిలో అగ్ని ప్రమాదానికి సులభంగా గురవుతాయి. ఈ విధంగా అగ్నిప్రమాదాలకు ఈ గుడిసెలే కారణమవుతున్నాయి కనుక ముఖ్యంగా విజయవాడ నగరంలో, పరిసరాలలోగాని, నగర మధ్యంలోగాని గుడిసెలపేటలు అవతరించకుండా తగిన చర్యలను ప్రభుత్వమూ, నునిసిపాలిటీ సిబ్బంది. ఉన్న వాటిలో గుడిసెలు కిక్కిరిసేట్లు లేకుండా తగినంత వెడంగా ఉండేట్లు ఏర్పాటు చేయించుటకు ప్రభుత్వం తగిన చర్యలు తీసికొనుట ఉచితం. క్రమంగా నగరం వెలుపల నివాస స్థలాలు చూపి, వీరిని అచ్చటికి తరలించటం ఉచితం.

అగ్ని ప్రమాదాలవల్ల నిర్వాసితులయిన వారి పునరావాసానికి తగిన చర్యలను ప్రభుత్వం వెంటనే తీసికొంటుందని ఆశిద్దాం.

కోర్టు నిర్దోషిగని తీర్పునిచ్చిన ఉద్యోగికి డిపార్టుమెంటు చేశిక్ష

పోలీసుకానిస్టేబుల్ రిట్ పిటిషన్

హైదరాబాదు, మే 12

ఒక ప్రభుత్వోద్యోగిని క్రిమినల్ కోర్టులో విచారణ జరిపి నిర్దోషి అని తీర్పునిచ్చి విడుదలచేసిన తరువాత మళ్ళీ ఆ ఉద్యోగిపైన డిపార్టుమెంటువారు దర్యాప్తు జరిపి శిక్షించడం ఎంతవరకు సమంజసమని నిన్న ఇక్కడ హైకోర్టులో పోలీసుకానిస్టేబుల్ శ్రీ జి వెంకటయ్య ఒక రిట్ పిటిషన్ పెట్టుకొన్నారు.

శ్రీ జి. వెంకటయ్య 1961లో కర్నూల్ జిల్లాలోని గుడివేముల పోలీసుస్టేషన్‌లో డ్యూటీలో వుండగా కర్నూలు టవున్ పోలీసు సబ్ ఇన్స్పెక్టరు అక్కడికిరాగా అతను అసభ్యముగా ప్రవర్తించాడనిసబ్ ఇన్స్పెక్టరు కేసుపెట్టారు. కోర్టు విచారణజరిపి సాక్ష్యం సంతృప్తికరముగా లేదనన శ్రీ వెంకటయ్యను విడుదల చేసింది. కాని ఆతరువాత డిపార్టుమెంటల్ విచారణజరిగి అతన్ని ఉద్యోగము నుండి బర్తరఫ్ చేశారని శ్రీ వెంకటయ్య పిటిషన్‌లో వివరించాడు.

పిటిషనర్ తరపున న్యాయవాదులు శ్రీయుతులు ఆదివిరామారావు, కె. నాగరాజారావు యమ్. రామకృష్ణారెడ్డి వాదించారు

విజయవాడలో మరోసారి ఘోర అగ్ని ప్రమాదం

పన్నెండు వందల ఇండ్లు, వేల రూపాయల ఆస్తికి నష్టం

విజయవాడ, మే 12

విజయవాడలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదాలవల్ల పదముగ్గురు చనిపోయారు వీరిలో పదిమంది కృష్ణలంకకూ ముగ్గురు సూర్యరావుపేటకూ చెందినవారు

గాయపడిన తొమ్మిది మంది నీ స్థానిక వైద్యశాలలో చేర్చారు.

సుమారు పదీ-పన్నెండు వందల ఇండ్లు అగ్నికి ఆహుతి అయివుంటాయని భావిస్తున్నారు. మొత్తం మీద కొన్ని వేలరూపాయల ఆస్తినష్టమైనది.

కృష్ణలో మంగళవారము అగ్ని ప్రమాదం జరిగింది. కాని మరునాడే మరొకసారి ఇచ్చట అగ్నిప్రమాదము జరిగింది.

శ్రీ యస్. చంద్రయ్య
(మహబూబ్‌నగర్)
వీరినిగురించి చిన్నటి ప్రతికలో పరిచయవ్యాసం ప్రకటించాము
(గో. ప. సం)

పునర్నిర్మించబడిన ఐజల్ పట్టణం

న్యూఢిల్లీ, మే 12

ఇటీవల భారత్ ప్రతికూలశక్తులు జరిపిన మారణహోమానికి ఆహుతైన మిజోకొండల్లోని ప్రధాన పట్టణము ఐజల్ పునర్నిర్మించబడుతున్నది.

మిజోవిద్రోహులు ఈ పట్టణాన్ని కొల్లగొట్టినపుడు వ్యాపార వాణిజ్య సంబంధమైన బజారుబార్ వివరణవిధిని ఎన్నో ప్రభుత్వభవనాలను భస్మీపటలం చేశారు మరికొన్ని ప్రాంతాలను గూడా అగ్నికాహుతి చేశారు. దాదాపుగా అస్సాం రైఫిల్ దళము వారి ముఖ్యకార్యాలయాన్ని దగ్ధము గావించాలనే లక్ష్యంతో వారు బజారుకు విప్పుతుంటిచారని అశాశాస్త్రంచే మంటలు చుట్టుముట్టినా విద్రోహుల తుపాకిగుళ్ళు వర్షములా కురుస్తున్నా అస్సాం రైఫిల్స్‌కు చెందిన సైనికులు ధైర్యముతో తమ స్థావరాలలోనే నిలిచి శత్రువులకు సమాధానం చెప్పారని వెల్లడైంది.

మిజో విద్రోహుల చర్యల వలన కలిగిన అపారనష్టాన్ని గూర్చి అంచనాలు పూర్తయ్యాయి. విద్రోహులు విధ్వంసంచేసిన భవనాలు పునర్నిర్మించబడుతున్నాయి. కొద్దిపాటి నష్టము జరిగినచోటికి మరమ్మతులు జరుగుతున్నాయి. ఆగస్టు మాసాంతానికి పట్టణపునర్నిర్మాణం పూర్తవుతుందని భావించబడుతున్నది.

(యు.పి.యస్)

--

వైద్య విద్యాన్ పరీక్షలు

విజయవాడ, మే 12

పైపరీక్షలు 1966 సం॥ము మే నెలయందు జరుగవలసి యున్నది. కాని పోస్టల్ ఉద్యోగస్తుల క్రమ వైఖరి వలన పైపరీక్షలకు సంబంధించిన ఉత్తరములు వగైరాలు సకాలములో అందనికారణముచేత జరుగలేదు. తిరిగి పరీక్షలు జరుగవలసిన తేదీలు ముందు ప్రకటించబడును

జేబుదొంగ మల్లయ్య అరెస్టు

హైదరాబాద్, మే 12

నిన్న ఇక్కడ జేబుదొంగ జి మల్లయ్యను బేగంబజార్ పోలీసులుఅరెస్టు చేశారు. ముఖరంజాహిరోడ్డు బస్సు స్టాండువద్ద ఒక ప్రయాణికుడు బస్సులోకి ఎక్కుతుండ మల్లయ్య జేబు కత్తిరించడానికి ప్రయత్నించాడు. అతన్ని వెంటనే పోలీసులకు అప్పగించారు.

వ్యవసాయ విజ్ఞానం

జొన్నపంటకు క్రిముల పీడ

మొక్క పెరగటం మొదలెట్టి నప్పటినుంచీ చీడలు, వ్యాధులనే ప్రతి సంవత్సరం పీడించడం అనే పంటలలో కొన్నిచోటల అనుభవముపల్ల మనం తెలుసుకున్నారు. ఒక్కొక్కప్పుడు ఈ పీడ యెంత విపరీతముగా వుంటుందంటే కోతల తరువాత మనం మిగిలేదేమీవుండదు. లేక అసలు కోతల అవసరము వుండకపోవచ్చును. వాతావరణం, కాలము అనుకూలముగా వున్నా లేక ప్రతికూలముగా వున్నా పంట ముఖ్యముగా ఎదుర్కోవలసిన విషమ పరిస్థితి ఇది.

1. జొన్నకాడ పురుగు; జొన్న మొక్క రెండువారాల లేక వయసులో వుండగా ఇది మొదటిసారి ఎదుర్కొంటుంది. పెద్దక్రిమి మామూలు ఇండ్లలో ఎగిరే పురుగుల్లో సరం పరిమాణంలో వుంటుంది అయితే ఇది కలిగించే నష్టం విపరీతం ఒక్కొకసారి 60 శాతము వరకూ పంటను ప్రాథమిక దశలో నాశనం చేస్తుంది ఈ క్రిమి విపరీతముగా వ్యాపిస్తే మొత్తం విత్తనాలను మళ్ళీ పొలములో నాటాల్సిన అవసరము యేర్పడ వచ్చు మొక్కనుంచి ఐయటకోసిన చిన్న కంకుల మీద క్రిమి గుడ్లు పెడుతుంది 2 8 రోజులలో గుడ్లు పొదగబడి పిల్లలు బయటకు వస్తాయి. వీటిని మాగట్లు అంటారు. లేక పసుపు రంగులో కాళ్ళు లేకుండా చిన్నచిగా వుంటాయి లేక కంకులలోని గాడలకు ఇవి రంధ్రంచేసి, ఆహారాన్ని సంపాదిస్తాయి. ఫలితం కంకులు నాశనమైపంట శూన్యం: ఈ రకంగా కొన్ని రోజుల తరువాత "మాగట్" చాలా క్రిములలాగానే తన ఆకారం మార్చుకుంటుంది. "ప్యూపా" ఆకారములో ఇది విశ్రాంతికి లేక నిద్రకు ఉపక్రమిస్తుంది. ఈ 'ప్యూపా' పెనసగింజలాగా వుంటుంది. రంగు మాత్రం పసుపు,కపిలో పలి కాడలలో ఇది నిద్రకువక్రమిస్తుంది రెండు రోజుల్లో మళ్ళా ఆకారములో మార్పు జీవము లేని 'ప్యూపా' ఆకారం నుంచి సల్లటి రంగులో పెద్దక్రిమి బయటకువస్తుంది. దీనికి రెక్కలుండి ఎగురుతుంది గుడ్లు పెడుతుంది. ఈ రకంగా మొక్కనినాశనం జరుగుతూ వీటిసంఖ్య పెరుగుతూ వుంటుంది- జొన్నకంకి వాడిపోయి నట్లుగానే చనిపోయినట్లుగా నే అను మానంకలగ్గానే పరిశీలించి చూడండి మధ్యలోని ఆకులు నల్లబడటం ద్వారా మీ అనుమానం దృఢపడుతుంది అని జయటకు వచ్చి చెడువాసన కలిగిస్తాయి.

అదృష్టవశాత్తూ ఒకపౌన్సు సిడిన్ 4 గ్యాలన్‌ల నీళ్ళలో కలిపి చిమ్మటం ద్వారా దీన్ని నివారించ వచ్చు, ఎకరానికి 50-60 గ్యాలన్‌లు చాలు. 15 రోజుల ఎడంలో 2 సార్లు ఈ రకంగా చిమ్మండి. మొదటి దఫా పంట రెండువారాల వయస్సు కలిగినప్పుడే చిమ్మండి

2 జొన్న కాండము తొలిచే పురుగు: జొన్నపంట రెండు నెలల వయస్సున్నప్పుడు ఈ క్రిమి వస్తుంది ఇది 1 నుంచి 1 సర అంగుళాల పొడుగులో సుమారుగా గులాబీరంగులో వుండే గొంగళిపురుగు. జొన్న కాడ మాగ్గటిలాగా గాకుండా దీనికి చాలా కాళ్ళుంటాయి. జొన్న మొక్క కాడలోకి ఇది రంధ్రంచేసూ పోతుంది- లోపల ప్రవేశించి ఆహారం తినటం ద్వారా కాడను గుల్ల చేసి వేస్తుంది. మొక్క ఎండిపోయి గింజల ఉత్పత్తికి పూర్వమే చచ్చిపోతుంది- ఈ గొంగళి పురుగు గూడా ఆకారం మార్చి ప్యూపా లాగా తయారయి అరతొంగుళం పొడుగుంటుంది కాడను విరిచి చూసినట్లయితే ప్యూపా కన్పిస్తుంది, రెక్కలతో గూడిన "మూత్" జయటకు వస్తుంది- చూడటానికి చిన్న సీతకోక చిలుకను పోలివుంటుంది గానీ అంత ఆకర్షణీయముగా రంగులతో వుండదు- ఈ మూత్ ఎండుగడ్డి రంగులో వుంటుంది- దీనికి రెక్కలు 1 నుంచి ఒకటిన్నర అంగుళాలపొడుగుంటాయి ఇది గుర్తిస్తే పెట్టడం మొదలు పెడుతుంది మళ్ళా అంతా మామూలే.

పైదాని లాగానే దీనినుంచికూడా మొక్కరక్షణ కవలంబించ వలసిన పద్ధతి ఒకటే- ఎండిన్ చిమ్మటం, రెండుసార్లుచిమ్మటం మంచిది. మొదటి దఫా 1 సర్నరనెలల వయస్సువ్నప్పుడు తరువాత 15 రోజుల తరువాత చిమ్మాలి.

మీ ట్రాక్టరు ఇంజను వేడి ఎక్కువగా ఎక్కకుండా నిరోధించండి

ప్రతి గ్యాలను పెట్రోలులోనూ 1/8వ వంతు మాత్రమే మీ ట్రాక్టరుకు అవసరమయిన విధంగా ఉపయోగపడుతోంది- మిగిలిన 2/8 వంతులు వేడి యెక్కువ చేస్తుంది- ఇందుకుగాను ఇంజను చల్లపరిచే పద్ధతి నవలంబించాలి. ఇంజను బాగా వేడెక్కిందంటే, చల్లపరిచే సాధనాలు బాగా పనిచెయ్యక పోవాలి లేదా విపరీతంగా పెట్రోలు ఈ వేడెక్కడములో ఖర్చవుతూవుండి వుండాలి. ఇంజను చక్కగా పనిచేయాలంటే త్వరగా యెక్కువగా వేడెక్కటం నిరోధించాలి. అందుకుగాను ఈ క్రింది పద్ధతులను అవలంబించండి.

1- రేడియేటరులోని నీటి మట్టం తగినంతగా ఎప్పుడూ వుంచండి.

2 థర్మోస్టాట్, నీటిసంపు జారిపోతుండా తిరిగేటందుకు వీలుగా ఘర్షణ తెల్పు తగినంతగా విగుపుగా వుంచండి.

3. రేడియేటరును ఎప్పటికప్పుడు పరీక్షించండి.

4 ఇంజన్‌నూనె నిర్ణీత మట్టంలో ఎప్పుడూఉండేట్లు జాగ్రత్త వహించండి- ఇందువల్ల ఇంజను పనిచేసే భాగాలల్లో పుట్టేవేడి బయటపోయేటట్లు చేస్తుంది.

5- పెడలుమీద ఒత్తిడి లేనప్పుడు క్లిచులు తేలిగ్గాకదలాలి- లేనట్లయితే ఇది ఇంజనుమీద ఒత్తిడి తెచ్చి వేడిని పుట్టిస్తాయి

6. చల్లపరిచే పరికరాలు మయిన గాలి వెళ్ళేటందుకు సుళువుగా రేడియేటరులోని గాలివెళ్ళే ప్రదేశాలుండేటట్లు జాగ్రత్త వహించండి- అక్కడ పోగయిన దుమ్ము ధూళి మొదలయినవి తుడిచేయండి లేదా వెళ్ళతో కొట్టేయడముగానీ, గాలితో ఊదేయటముగానీ చేయండి-

7- రేడియేటరులోపలి మార్గాలు చల్లటినీరు ప్రవహించకుండా నిరోధించే మార్గాన్ని చూడండి. యెక్కడయినా ఆగినట్లుంటే రేడియేటరు పరికరాలపరిచే సాధనాన్ని బజారులోనూ వాటిప్రకారం పరికరాన్ని శుభ్రం చేయండి-

8- రేడియేటరు మీది మూత జాగ్రత్తగా వుండేటట్లు చూడండి- లేకపోతే చల్లపరిచే శక్తితగ్గిపోవచ్చు.

9- తగినంత వేడిలో థర్మోస్టాటు బాగుగా తెరుచుకునేటట్లు చూడండి- మీ ట్రాక్టర్ మాన్యువల్‌లో ఇది తెల్పబడింది-

పైన చెప్పిన చిన్నచిన్న జాగ్రత్తలు పాటించడము ద్వారా మీ ట్రాక్టరు చక్కగా పనిచేస్తుంది-

పచ్చిఅకుఎరువు వరి ఉత్పత్తిని పెంచుతుంది

ప్రతి పంటకూ బాగా సేంద్రియపు ఎరువు వాడకం తప్పనిసరి. అయితే మామూలు ఎరువు ధర విపరీతముగా పెరిగిపోయింది. ముఖ్యముగా వరి పంటకు ఎరువు సంపాదించడం చాలా కష్టంగావుంది కాబట్టి పచ్చిఎరువును పండించండి, లేదా పచ్చి ఎరువును వాడండి పచ్చిఅకుఎరువుపంటేనేలలో రెట్లుకొమ్మలు. మొదట్లు మొదలయినవి దున్నటం. పచ్చిఅకులు బైటనుంచి తెచ్చి నేలలో పూడ్చినట్లయితే దాన్ని పచ్చిఆకుఎరువుఅంటాం. మనకు బాగా వర్షమిస్తే పచ్చి ఎరువులు రెండు అనుము జీలుగ తేలిక మధ్యరకం నేలలో బాగా తయారవుతుంది. నేల దీనికి వ్యతిరేకమైనట్లయితే జీలుగా వాడండి. ఇది తప్పనేలను నీరుఎక్కువగా వున్న దాన్నిగూడా తట్టుకో గలదు. ఈ రెండువంటలు కూడా త్వరగా అంటే 6 7 వారాలలో 2టన్నులు ఇంకా ఎక్కువగా పచ్చి ఎరువును ఇస్తాయి నేలనుబట్టి వరి కోతకు 10-15రోజులముందు నీరుతీసివేసిన వెంటనే విత్తనాలు జల్లేటట్లయితే దున్నటం అవసరం.

విత్తనాలు ఎకరానికి అనుము 15-20కిలోలు జీలుగ 10-15కిలోలు నేల బాగా ఎండినట్లయితే ఒకటిరెండు సార్లు నీరుపెట్టండి. వాటిని 5-7 వారాలకు దున్నండి

పచ్చి ఎరువుపంటలకు నాటేటప్పుడు సూపర్ ఫాస్ఫేట్ రసాయన ఎరువు వాడటం మంచిపద్ధతి. సూపర్ ఫాస్ఫేట్ ఎంతవాడవలసిందీ తర్వాత వేసే పంట అవసరాన్నిబట్టి వుంటుంది. పచ్చిఎరువుపంటలు గాలినుంచి నైట్రోజనును గ్రహించటానికి మొదట్లో కాడ బాగా ఎదగటానికి సూపర్ ఫాస్ఫేట్ బాగా ఉపకరిస్తుంది.

పచ్చి ఎరువును పండించవట్లయితే పచ్చిఆకు ఎరువును వాడండి పీము తంగెడు లేక కానుగు లేక ఉల్లేడు కొమ్మలు వాడండి. ఇంకా పరిశోధనాలల్లో మొలిచే తంగేడు మరియు వెంపలి పరిపాలంలో వేసి నీరుపెట్టండి. వారుమళ్లకు 15-20 రోజులు ముందు ఈ రకముగా చేస్తే పచ్చిఆకు మళ్ళా ఎరువుగా తయారవడానికి కాలం తగినంతగా వుంటుంది.

మీకు అవసరమైన పచ్చిఆకు ఎరువు మొత్తంమీరు పండించడము చాలా మంది. "రవి" (చలికాలం) కాలములో సాలం గట్లమీద జీలుగ పండించి, కాయలు ఎండేటప్పుడు విత్తనాలు ప్రోగుచేయండి.

అనుము విత్తనాలికి పొలములో కొంతభాగం తీసాయింపుతుంది. నేల అరు వైనదైతే, అనుము బాగాపండుతుంది. అనావృష్టి పరిస్థితుల్లో 2 పార్లు నీరు పెట్టండి. కాయలు ఎండటంమొదలెట్టే సమయము విత్తనాలను ప్రోగుచేయండి.

ఎక్కువ తయారయ్యే ఇంట్లో ఎరువును గూర్చి మరో మాటః వరి తీసేసు వృథాచేయవద్దు. అవసరముగావాల్సుకండి. ఇది మంచిశేంపోస్టు ఎరువుగా తయారవుతుంది. మీఎరువుల గోతిలో దీన్ని వేసి పేడతో కలిపిన నీళ్లజల్లండి ఈ రకంగా వరుసగా చేస్తూపోండి. 3-4 వరుసలు తేలిగ్గా తయారు చేయవచ్చు. ఐతే పేడనీళ్ళు పేడ తప్పనిసరి లేనట్లయితే పూర్తుళ్ళు కంపోస్టు ఎరువుగా తయారవడానికి చాలాకాలము పడుతుంది. ఇప్పుడే మొదలుపెట్టండి.

(రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల సౌజన్యంతో)

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥రముల అనుభవము గల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ హ్యాన్స్ (గవర్నమెంటు రిజిష్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లుగాని గుప్తరోగము గలవారు డాక్టరుగారిని సంప్రదించి మొదటిదినమే పరిపూర్ణ యౌవనము పొందండి. డాక్టరుగారు అతుల రోగులను బాగుచేసినవారు.

ఒకవేళ చిన్నతనములో చెడుపనులవల్లనైన, మరియు పెద్దవయస్సులో బలహీనతవల్లనైన, మరియు ఏ విధములనైన బలహీనము కల్గివుండిన మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికీ సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తి లేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క వరోగమైన, పైల్స్, దమ్ము మీకు ఏవిధమైన సంశయము లేకుండ బాగుగా చేయబడును. సరములు బలహీనత విలిలిమిషన్‌లతో చేయబడును. ఒక్క రోజుబాగుగా చేయబడును. సంప్రదింపు సమయము :-

ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు సా॥ 4-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్-(ఏ.పి.

6వ సంయుక్తవారం

జీవిత పరమార్థం తెలియని యువతీ యువకుల ప్రణయగాథ

కే. ప్రొడక్షన్స్:

"దిల్ దియా దర్ద్ లియా"

(ఈస్టుమన్ కలర్)



నా॥ దిలీప్ కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యాము, సజ్జన్, రాణి, ఎస్. నజీర్, నప్పు, దులారి, జానిబాబర్.

దర్శకుడు: ఎ. ఆర్. కార్దార్
సంగీతం: నౌషాద్
పాటలు: షకీల్

నౌరంగ్ హైదరాబాద్
ఆషా హైదరాబాద్

రోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

ప్యారడైజ్ ఉసిం॥దాబాద్

రోజు 3 ఆటలు: 3-00, 6-30, 9-30

మరియు నాజ్ -పర్భణి రమేష్ -నిజామాబాద్

—విజయచిత్ర

ప్రజాస్వామిక వ్యవస్థకు మూలం సహకార విధానాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘానికి పాలకవర్గోత్సవంచేస్తూ గవర్నర్ ఉద్ఘాటన

హైదరాబాద్, మే 12

ప్రజాస్వామిక వ్యవస్థను పటిష్టంచేసే నిమిత్తం సహకార సూత్రాలను విస్తరించవలసిన అవసరం గతరాత్రి ఇక్కడ గవర్నర్ శ్రీ పట్టం థానుపిళ్ళై ఉద్ఘాటించారు.

దేశంలోని అన్ని రంగాలకు ఈ సహకార సూత్రాన్ని వర్తింపచేయాలని ప్రత్యేకించి ఏదోఒక రంగానికి పరిమితం చేయరాదని ఆయన కోరారు.

ఆంధ్ర-తెలంగాణ సహకార సంఘాలను విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘం అని నూతనముగా నెలకొల్పిన సంస్థకు గత సాయంత్రం గవర్నర్ ఫాంహౌస్‌లో జరిగిన ప్రత్యేక ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు

ఆ తరువాత ముఖ్యమంత్రి "సహకార సమాచారం" ప్రత్యేక సంచికను కూడా ఆవిష్కరించారు

నవాబ్ మెహదీనవాజ్‌జంగ్, డా॥ యస్ కె సత్యనారాయణ కూడా ఈ సందర్భములో ప్రసంగించారు.

గవర్నర్ ప్రారంభోపన్యాసమ

13 వ సంయుక్త వారం

కళ్ళకు పండువైన నృత్యాలు కడుపుబ్బ నవ్వించే హాస్యాలతో ఉల్లాసాన్నిచ్చే చి|తం

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)



దర్శకత్వం: సి. పుల్లయ్య | నిర్మాత: తోట సుబ్బారావు | సంగీతం: ఘంటసాల

కా॥ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి, భానుదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్ బాబు, రాజబాబు, అల్లు రామలింగయ్య,

సాగర్ హై|దరాబాద్ — **అంజలి** సికిం|దరాబాద్

|పతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

6వ వారం లక్ష్మీటాకీస్-(వరంగల్)

---పూర్ణా పిక్చర్స్ రిలీజ్

విజయవంతమైన 4 వ సంయుక్త వారం

ఎన్నాళ్ళ కెన్నాళ్ళకో ఒక హాస్య చి|తం

తెలుగులో హాస్య |పధాన చి|తాలు చాలా తక్కువ అం|ధుల అభిమాన హాస్యనటుడు: శ్రీ పద్మనాభం అం|ధుల నందరినీ అలరించేందుకు సమర్పిస్తున్న హాస్య |పధాన సాంఘిక చి|తం



రేఖా|మువీస్ ఆర్ట్స్

పద్మనాభం

పట్టాభిరాం

మీనాక్షీ సుందరేశ్వరరావు

B. వీరుపాక్షం

కా॥ శోభనబాబు, గీతాంజలి, పద్మనాభం, వాణిశ్రీ, రమణారెడ్డి, పేట శివరాం, కాంతారావు, |పభాకరరెడ్డి, ముక్కామల, పద్మశ్రీ నాగయ్య,

|పభాత్ హై|దరాబాద్ — **రాజేశ్వర్** సికిం|దరాబాద్

|పతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రాజరాజేశ్వరి |పభాత్

12 వ సంయుక్త వారం

|శవణపేయమైన పాటలు, మనోహరమైన నృత్యాలు, సాహసోపేతమట్టాలు గల అసమానమైన చి|తం

వీనస్ పిక్చర్స్ (మ|దాసు):

* సూరజ్ *

(తెలుగు)

కా॥ వైజయంతిమాల, రాజేం|దకుమార్, జితేంద్ర, ముంతాజ్, జాగీర్దార్, దేవిడ్, ఆగ, జానీవాకర్.

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి | దర్శకత్వం: టి. |పకాశరావు | సంగీతం: శంకర్-జైకిషన్

జమ్ఖుడ్ మహల్ (పర్కంటివద్దు), హై|దరాబాద్ — **మినర్వా** సికిం|దరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మినర్వాలో ఆటల సమయాల్లో మీ సీట్లు రిజర్వు చేసుకోండి

మరియు అశోక్ - నిజామాబాద్ | విజయ - హన్మకొండ

గగల్ - లాతూర్ | త్వరలో: రీగల్ - పారంగాబాద్ లక్ష్మి - గుల్బర్గా

---అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, రిలీజ్

17 వ సంయుక్త వారం

దీపక్-హై|దరాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-30

మరియు రోజ్-కరీంనగర్

|పభాత్-ఖమ్మం

ఆఖరి వారం

కల్పనాలోక్స్:

కాజల్

(తుమ్లుమ్ కలర్)

కా॥ మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేం|ద, పద్మిని,

హెలెన్ & మహమూద్

దర్శకత్వం: రామ్మహేశ్వరి

సంగీతం: రవి

లిబర్టీ-హై|దరాబాద్

ఆటలు: 3-00 6-15, 9-30

మరియు రీగల్ కొరంగాబాద్ — లక్ష్మి గుల్బర్గా

శారదా వాంకిడ్ — గుల్జార్ యం బిదర్

ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్



హై|దరాబాదు-ఎ

శనివారం మే 14

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతము, వార్తలు, 6-10 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-40 ఆం॥ వా॥ 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య గోష్ఠి, 7-00 తె॥వా॥, 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే), 7-30 గాత్రసంగీతం (కళాశాల విద్యార్థులు), 7-45 సుగమ సంగీతం, 8-00 ఆం॥వా॥, 8-15 హిం॥వా॥; 8-30 విజయవాడ వలె, 9-00 వాతావరణ మూచన, |పసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 తరుణభారతి, 1-30 ఆం॥వా॥, 1-40 చిత్రగీతాలు, 1-50 తె॥వా॥, 2-00 వాతావరణ మూచన సుగమ సంగీతం, 2-10 ఉ॥వా॥, 2-20 చపాల్ పహాల్ ఉర్దూలో కార్యక్రమము, 3-00 కన్నడ |శోతలకు, 3-15 మరాఠీ |శోతలకు, 3-30 బాలానందం 4-00 |పసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక |పకటనలు, 5-35 విజయవాడవలె, 6-00 ఆం॥వా॥ 6-05 |పాంతీయ వార్తలు (ఉర్దూ), హైదరాబాద్, కడపలు మాత్రమే 6-15 |పాంతీయవార్తలు, 6-25 |పస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె॥వా॥, 7-15 దీక్ష, 7-25 ముఖ్య |పకటనలు, 7-30 విజ్ఞాన శాస్త్ర సమీక్ష (విజయవాడ నుండి రిలే) 7-45 కమలా శాంతుడి సొత్తు ము నాటిక (అంకించంద చక్రవర్తి నవలకు రేడియో అనుసరణ- అనుసరణ: డి మహీధర్, 8-00 హిందీ కవి సమ్మేళనం: మీరాబాయ్ |పసంగము (హిందీ), 8-10 పరిచయ |పతం 8-20 |పసంగం (ఉర్దూ) 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 రసూల్ బాయి, 8-55 |పస్తుతాంశం, 9-00 ఆం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండిరిలే) 11-00 ఆం॥వా॥, 11-05 వాతావరణ మూచన, జనగణమన, |పసార సమాప్తి.

హై|దరాబాదు బి

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మా|తమే)

మ॥ 12-30 హైదరాబాద్ ఎవలె, 2-10 గానసుధ, మహారాజపురం విశ్వనాథ అయ్యర్, టి. వి. రత్నం, 2-20 లలిత సంగీతం, 2-30 ఎం. శేషగిరిరావు వయొలిన్, 3-30 హైదరాబాదు ఎ వలె, 4-00 వ్రసార సమాప్తి

80.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె, 7-00 తె॥వా॥, 7-15 హైదరాబాద్ ఎ వలె, 8-30 గాత్ర సంగీతం: నిలయ విద్యాంసుడు, 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 వాతావరణ సూచన, జనగణమన, |పసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాత సంగీతం, వార్తలు, 6-10 భక్తిరంజని, 6-40 ఆం॥వా॥, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య సంగీతం, 7-00 తె॥వా॥, 7-15 సంగీత శిక్షణ (సీరియర్లకు) 7-30 పాలవెల్లి, 8-00 ఆం॥వా॥, 8-15 హిం॥వా॥, 8-30 మహారాష్ట్ర వాద్య సంగీతం, 9-00 |పసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం (హై|దరాబాదు నుండి రిలే), 1-00 తరుణ భారతి (హైదరాబాదు నుండి రిలే), 1-30 ఆం॥వా॥, 1-40 హిం॥వా॥ 1-50 తె॥వా॥, 2-00 వాతావరణ సూచన, |పసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక |పకటనలు, 5-35 లలిత సంగీతం, 6-00 ఆం॥వా॥, 6-05 వాద్య బృందం, 6-15 |పాంతీయ వార్తలు, 6-25 వ్రస్తుతాంశం, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె॥వా॥, 7-15 దీక్ష, 7-25 ముఖ్య |పకటనలు, 7-30 విజ్ఞాన సమీక్ష, 7-45 నాటిక (హై|దరాబాద్ నుండి రిలే), 8-00 కల్పనాశ్రోతలు కోరిన పాటలు, 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 8-55 |పస్తుతాంశం, 9-00 ఆం॥వా॥, 9-15 చెప్పుకోదగిన విషయాలు ఆంగ్లములో, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము (ఢిల్లి నుండి రిలేర 11-00 ఆం॥వా॥, 11-05 |పసార సమాప్తి, జనగణమన.

జపాన్ తీర |పాంతంలో చైనా బాంబు రేడియో

ధార్మిక ధూళి

జపానీస్ శాస్త్రజ్ఞుల అంచనా

టోక్యో, మే 12

చైనా ఉదజనిబాంబు |పయోగము ఫలితముగా నిన్న తెల్లవారుజామున జపాన్ తీర |పాంతంలో మొత్తము 17 రేడియోధార్మిక అణురేణువులు రాలినాయని, వీటిలో అత్యధికంగా వుదని నిగాటా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞులు |పకటించారని జపానీస్ వార్తాసంస్థ వెల్లడించింది.

చైనా ఇటీవల పూర్వం |పయోగించిన బాంబులకంటె ఈ బాంబు అతి శక్తిమంతమైనదని ఈ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

రేడియో ధార్మిక ధూళిని సేకరించడానికి జపానీస్ విశ్వవిద్యాలయం |పత్యేకంగా కొన్ని ఎలక్ట్రికల్ యంత్రాలను అమర్చింది.

ఉఖ్రుల్ సబ్‌డివిజన్ లోకి వెయ్యిమంది నాగా విద్రోహుల |పవేశం

లోకసభలో శ్రీ హాథీ వెల్లడి

న్యూఢిల్లీ, మే 12

నాగా విద్రోహుల |పభుత్వానికి చెందిన వెయ్యిమంది సాయుధనాగాలు మణిపూర్‌లోని ఉఖ్రుల్ సబ్‌డివిజన్‌లోకి ఒటీపల |పవేశించారని తెలుస్తున్నది.

హోంశాఖలో స్టేట్ మంత్రి శ్రీ జెయల్ హాథీ పైనమూచారం విస్మయకరంగా వెల్లడిస్తూ ఈ నాగా విద్రోహులు నాగాలాండ్ నుండి ఉఖ్రుల్ లోకివచ్చి వివిధ |పాంతాలలో అడవులలో శిబిరాలు నిర్మించుకొన్నారని చెప్పారు.

మిజోదుండగులు కూడా మిజోండలలో మణిపూర్‌లోని చాందూర్ సబ్‌డివిజన్‌లో తిరుగాడుతున్నారని అవసరమైనపుడు తగు చర్యలు తీసుకోగలమని మంత్రి హామీఇచ్చారు.

రష్యాలో యువకులూ ఉద్యోగాలు

మాస్కో, మే 12

సోవియట్ యువజనులకు 1966 ఒక గడ్డు సంవత్సరం. సెకండరీ పాఠశాలల విద్యాభ్యాసంకాలం ఒక సంవత్సరము తగ్గించబడింది. అందుచేత ఈ వేసవిలో 11 వతరగతి విద్యార్థులతోపాటు 10 వ తరగతి విద్యార్థుల సెకండరీ విద్యాభ్యాసం కూడా పూర్తవుతుంది. అంటే మామూలుగా ఏటా మెట్రిక్యులేషన్ సర్టిఫికేట్లు పొందేవారికంటే ఈ సంవత్సరం రెట్టింపు మంది ఆ సర్టిఫికేట్లను పొందుతారు. ఆ తరువాత వారంతా ఏమిచేస్తారు? వీళ్ళకు ఎన్నుకుంటర? వారు పెద్దలైజ్డ్ సెకండరీ పాఠశాలలోగాని, ఉన్నత విద్యాసంస్థలలోగాని చేరవచ్చు లేదా చేరాలి. లేదా పరి|శమలలోనో, వ్యవసాయ రంగంలోనో, ఇతర కొన్ని సేవాసంస్థలలోనో ఉద్యోగాలైనా చూసుకోవాలి లక్షల సంఖ్యలోవుండే ఈ యువకులందరికీ అవకాశాలు లభిస్తాయా?

మామూలుగా ఏటా చేర్చుకునే సంఖ్యకంటే రెట్టింపు మందిని సోవియటు విశ్వవిద్యాలయాలూ, విద్యాసంస్థలూ, స్పెషలైజ్డ్ సెకండరీ పాఠశాలలూ చేర్చుకోవాలని కొని లక్షల మంది యువకులకు కొద్దినెలల్లో వృత్తి విద్యలనుసేర్చి వారందరికీ ఉద్యోగాలు చూపడం సులభమైన పనికాదు అభివృద్ధి చెందిన ఏ దేశంలోనైనా ఇటువంటి పరిస్థితి యువకులకు ఒక ఉపద్రవకరమైనదిగాను, పరిష్కారంకాని సమస్యగాను వుంటుంది.

అయినప్పటికీ సోవియట్ |పభుత్వం యీ గడ్డు సమస్యను పరిష్కరించింది. 1966లో సెకండరీ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసే యువకులందరికీ ఉన్నత విద్యాసౌకర్యాలనూ, ఉద్యోగాలనూ, ఏర్పాటు చేయదానికి తీసుకోవలసిన చర్యలను గురించి సోవియటుదేశ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర సంఘము, సోవియట్ మంత్రివర్గమూ ఒక నిర్ణయాన్ని తీసుకున్నాయి. ఆ నిర్ణయం |పకారం సెకండరీ విద్యాభ్యాసాన్ని 8 సంవత్సరాల విద్యాభ్యాసాన్ని పూర్తిచేసే యువతీ యువకులందరికీ ఒకర్ని కూడా విడువకుండా అవకాశాలు కల్పించబడతాయి. అయితే ఈ చిక్కు సమస్య ఎలా పరిష్కరింపబడింది?

పరిష్కారం

1966లో 8 సంవత్సరాల విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన విద్యార్థులు 6 లక్షల 81 వేల మంది అదనముగా 9 వ తరగతిలో చేర్చుకోబడుతారు. అదేవిధంగా స్పెషలైజ్డ్ సెకండరీ పాఠశాలలో అదనముగా మరో 1 లక్ష 24 వేల మంది చేర్చుకోబడుతారు. అలాగే సాంకేతిక, వృత్తి విద్యాపాఠశాలల్లో అదనముగా మరో 1 లక్ష 81 వేల 800 మంది చేర్చుకోబడతారు. సెకండరీ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసినయువకులకువృత్తివిద్యలలో శిక్షణ ఇవ్వడంతోనూ, పెద్ద పారి|శామిక సంస్థలలోనూ, |పభుత్వ వ్యవసాయ క్షేత్రాలలోనూ, గృహ నిర్మాణ సంస్థలు మొదలైన సంస్థలలోనూ |పత్యేక వృత్తి విద్యా పాఠశాలలు ఏర్పాటు చేయబడతాయి. ఆ పాఠశాలలో దాదాపు 9880 మంది యువకులకు శిక్షణ యివ్వబడుతుంది.

అదేవిధంగా, యీ సంవత్సరం సెకండరీ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసిన వారిలో 10 లక్షల మందికిపైగా ఉన్నత, వృత్తి విద్యాభ్యాసాన్ని కొనసాగించే అవకాశాలు కల్పించబడుతున్నవి.

దీనిమూలంగా సహజంగానే విద్యాశాఖ ఖర్చులు పెరుగుతాయి. విద్యాసంస్థలను విస్తృత మొనర్చవలసి వుంటుంది. అదనపు ఉపాధ్యాయులను నియమించవలసి వుంటుంది. వీటన్నిటికీ సోవియట్ |పభుత్వం తన బడ్జెటులో నిధులను కేటాయించింది.

అదేవిధంగా పారి|శామిక సంస్థలకూ యితర |పజాసేవా సంస్థలకూ కూడా సెకండరీ విద్యాభ్యాసాన్ని, 8 సంవత్సరాల విద్యాభ్యాసాన్ని పూర్తిచేసినవారికి ఉద్యోగాలు చూపించడమనే క్లిష్ట సమస్య ఎదురౌతుంది.

అయినప్పటికీ, బాగా అభివృద్ధి చెందిన ఆధునిక ఉత్పత్తికి అదనపు చేతులుకావాలి. యోగ్యతగల నిపుణులు కావాలి. అందుచేతనే పారి|శామిక, వ్యవసాయ, నిర్మాణ, రవాణా సంస్థలకూ, పౌరసేవా సంస్థలూ మూడేళ్ల వృత్తి విద్యా శిక్షణా పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నాయి. వివిధ వృత్తులలో నిపుణులు వాటిలో తర్ఫీదు పొందుతారు. ఈ యేర్పాట్ల కయ్యే ఖర్చులన్నిటినీ |పభుత్వమే భరిస్తుంది.

సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో ఉద్యోగాలు

సెకండరీ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసినవారిలో 5 లక్షల మందికి తక్కువగా కుండా సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, |పభుత్వ క్షేత్రాలూ, ఇతర |పభుత్వ వ్యవసాయ సంస్థలూ ఉద్యోగాలు చూపుతాయి. ఉద్యోగం చేస్తూ వుండగానే వారికి వ్యవసాయ యంత్రాలు నడపడం, గృహనిర్మాణం పశువులపెంపకం మొదలైన పనులు నేర్పబడతాయి. అదేవిధంగా దేశంలోని పాడిక్షేత్ర, రవాణా సహకార సంస్థలు 8 లక్షల 14 వేలమంది యువకులకు ఉద్యోగాలనిస్తాయి.

యువజనుల ఉద్యోగసమస్యను పరిష్కరించే అధికార సంఘాలలో |పభుత్వ |పతినిధులు, పార్టీ |పతినిధులు |కేడ్ యూనియన్ |పతినిధులు, యువజన కమ్యూనిస్టు సంఘ |పతినిధులూ సభ్యులుగా వుంటారు. జాతీయ ఆర్థికవ్యవస్థ అన్ని శాఖలలోనూ జరిగే యీ ముఖ్యమైన కార్యక్రమాన్ని ఆ సంఘాలు కంట్రోలు చేస్తూ సలహాలిస్తూ వుంటాయి.

అంజలి

అనరల్ బజార్, సికిం|దరాబాద్

ఫోన్: 74816

|పతిరోజు ఉ॥ 10-30 గం॥

వారసత్వం

(తెలుగు)

కా॥ ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, గిరిజ, రేలంగి, రాజనాల

రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80

నేటి రా|త్రి — నేటి రా|త్రి

మహాభారత గాథనుండి గైకొన్న మహోజ్వల సం|గామ గాథా చి|తం

మహాలక్ష్మి మూవీస్ వారి:

భీమాంజనేయ యుద్ధం

(తెలుగు)



కా॥ శాంతారావు, రాజశ్రీ, రమణారెడ్డి, ఎస్. వరలక్ష్మి, దండమూడి రాజగోపాలరావు, చలం, కె. శుభ్రర్, ముక్కామల, విజయశ్రీ.

దర్శకత్వం: ఎస్. డి. లాల్ | సంగీతం: టి. వి. రాజు

కమల్-హై|దరాబాద్ — **మనోహర్**-సికిం|దరాబాద్

|పతిరోజు 3 ఆటలు: 3-15, 6-15, 9-30

మరియు శ్రీనివాస్-వరంగల్

-మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్

రేవ సంయుక్త వారం

(భారత |పభుత్వంచే అవార్డు సర్టిఫికెట్ పొందిన చి|తం)

ఆకర్షణాత్మకమైన అపురూప చి|తం జీవితంలో ఒక పర్యాయం లేక రెండు పర్యాయములే వచ్చును

నవకేతన్ ఇంటర్నేషనల్స్:

* గైడ్ *

(న్యూయార్క్‌లో |పాసెస్ కాబడి |పింట్లు తయారు చేయబడినవి)



నిర్మాత: దేవానంద్ | దర్శకత్వం: విజయానంద్ | సంగీతం: ఎస్. డి. బర్మన్

కా॥ దేవానంద్, వహీదారెహమాన్, కిశోర్ సాహు, లీలాచిట్నిస్, జాగీర్ దార్, అన్వర్ హుసేన్, ఉల్లాస్, మృదులారాణి.

ప్యాలెస్ (హై|దరాబాద్) — **అజంతా** (సికిం|దరాబాద్)

రోజు 3 ఆటలు: 3-45, 6-0, 9-30.

రెండు థియేటర్లలో ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

కాంప్లిమెంటరీలు చెల్లవు

|పారంభమున తప్పక చూడండి:

మరియు లిబర్టీ-వాండేడ్ — మోహన్-పారంగాబాద్

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్నతనములో చెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేకవిధములుగా సాధారణమైన మందులను తీసుకొనుట వలన రోగము వయసు శాక విమగు చెందిన యెడల ఈ దినమే |పఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగములను నయముచేసిన వారిని కలిసి కొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గం॥లలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలెనే శాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ బాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సం|పదించు సమయము — ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

త్వరలో విడుదల

మీ అభిమాన థియేటర్లలో

ప్రేమాభిమానాల విజయరంగరంగ మారగొన్న విశిష్టాత్మక చిత్రం

ప్రసాద్ ప్రొడక్షన్స్ (మద్రాసు) సమర్పించు

* దాదిమా *

(అష్టమంగళగిరి)

నిర్మాత దర్శకులు: యల్. వి ప్రసాద్

సంగీతం: రోషన్

తా॥ ఆశోక్‌కుమార్, వీనారాయ్, దిలీప్‌రాజ్, దుర్గాకోటి, రెహమాన్, శశికళ, ముంతాజ్, మహమూద్.

అమ్మకమునకు

హైదరాబాద్ నుండి 40 మైళ్ళ దూరములో రైల్వే స్టేషన్ సమీపమున బస్ మార్గంలో చేవెళ్ల పైనే పైనగల వరి, చెరకు పండే భూమి 10 ఎకరములు, దాన తోట కు తగియుండి పెద్దబావి, ఎలక్ట్రిసిటీ మోటార్ పంపింగ్ సెట్‌తో గల మెట్టభూమి దానిలో మామిడిచెట్లు వున్నట్టిది అమ్మగమునకుగలదు.

సంప్రదించండి:

ఫోన్: 35766

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడిపన్ను విధించటం మంచిది కాదన్నారు. పెట్టుబడిదారు చేతిలో కొంత సొమ్ము మిగిలేట్లు చూడటం అవసరం అన్నారు.

పరోక్ష పన్నులను వెంటనే తగ్గించటం సాధ్యము గాదన్నారు. ఉత్పత్తిని పెంచటము ప్రభుత్వ లక్ష్యమని ఈలక్ష్యము సిద్ధించినవాడు, ధరలతగ్గింపునకు దీనుపుతుందనీ, అపుడు పరోక్ష పన్నులు తగ్గింది, అందువల్ల వచ్చే లోటును ప్రత్యక్ష పన్నుల విధింపువల్ల పూడ్చుకొనే అవకాశము లభిస్తుందనీ ఆర్థికమంత్రి వివరించారు

నేడే గొప్ప విడుదల

రామకృష్ణ, యస్. ఏ. టి. వారి

శ్రీకృష్ణ పాండవీయం

శీష్ మహల్ - అమీర్‌పేట

ఉ॥ 10-30, 2-30, 6-00, 9-30.

తా॥ N T రామారావు, K R విజయ, ఉదయకుమారి, గీతాంజలి, ముక్కామల.

డైరెక్షన్, స్క్రీన్‌ప్లే: N. T రామారావు



13 14, 15 తేదీలలో రోజూ 4 ఆటలు కలవు:

మరియు

అమర్ టాకీసు-దిల్కుఖనగూడ

నేడు 8 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఎస్. ఎస్. ఎ పి. రిలీజ్

నిరాయుధీకరణ పట్ల చైనాకునమ్మకం లేదు

ఆచరణకురాని ప్రతిపాదనలు చైనాచేసినట్లు అమెరికన్ ప్రతినిధి వివరణ

వాషింగ్‌టన్, మే 12

చైనా-అమెరికాలు పరస్పర విరుద్ధముగా అణ్వస్త్రాలు ప్రయోగించుకోవద్దని చైనా చేసిన ప్రతిపాదనను అమెరికన్ ప్రభుత్వం కరాఖండీగా తిరస్కరించిందని చైనీస్ ప్రధాని చౌఎన్‌లై చేసిన ప్రకటన యదార్థమేనని అమెరికన్ విదేశాంగ శాఖ నేడు ధృవపరిచింది.

గత నవత్సరం చైనా పై ప్రతిపాదనను ప్రకటించింది. ఆ తర్వాత అమెరికాకు ఆప్రతిపాదను మూడించిందని. దాని నిరాయుధీకరణపట్ల అది చైనా చిత్తశుద్ధితో చేసిన ప్రతిపాదన మాత్రమేనాదని అమెరికన్ ప్రభుత్వ ప్రతినిధి స్పష్టీకరించాడు.

వార్సా సంభాషణల సందర్భంలో ఉభయదేశాల రాయబారుల మధ్య ఈ ప్రతిపాదనపై చర్చ జరిగినట్లు తనకు తెలియదని ఆయన అన్నారు.

అణ్వాయుధాల ప్రయోగాలనిషేధపు ఒప్పందంపై చైనా సంతకము చేయడానికి నిరాకరించిందని అణ్వాయుధాల పొమగ్రిలో కోతజరగాలనే అంశాన్ని కూడా చైనా నిరాకరించిందని అమెరికన్ ప్రతినిధి చెల్లడించాడు.

....

చైనా ప్రేల్చిన అణుబాంబుశక్తి

వాషింగ్‌టన్, మే 12

చైనా ప్రేల్చిచూచిన అణ్వాయుధశక్తి మొదలు ఊహించినదానికన్నా అయ రెట్లు అధికమని అది హైడ్రోజన్ బాంబో కాదో ఇంకా స్పష్టంకాలేదని యు ఎస్ విదేశాంగప్రతినిధి నేడు తెలిపారు. ఈబాంబు 180 వేలటన్నుల టి ఎన్.టి శక్తిగలదట.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువు భత్యం

పెంచుటకై కేంద్రం సహాయపడలేదని రాజ్యసభలో స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మే 12

కేంద్రప్రభుత్వ ఆర్థిక శక్తిగూడా పరిమితమే కావున రాష్ట్రాలు తమ ఉద్యోగులకై కరువుభత్యాన్ని పెంచుటకు కేంద్రప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని చేయలేకపోయింది. నేడు రాజ్యసభలో ఆర్థికశాఖ స్టేట్ మంత్రి భగవత్ తెలిపారు. రాజ్య సభలో పలువురు సభ్యులు కరువు భత్యం విషయమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల మధ్యగల వ్యత్యాసాన్ని తగ్గించుటకు కేంద్రం ఏమి చేయగలదో తెలుపవలసినదిగా కోరారు. ఒకే స్థలములో పనిచేసే కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు ఆదేవరలకువస్తువులకొనుక్కోవడం లేదా? అని అడిగారు.

ఇండియాకు డెన్మార్క్ అప్పు

కోపెన్‌హేగన్, మే 12

వడ్డీలేకుండా కేనిష్ ప్రభుత్వము 30మిలియన్‌ల కోపన్‌లు (15లక్షల పైర్లింగ్‌లు) భారతదేశానికి అప్పు ఇస్తున్నది. ఈ దత్తంతో ఇండియా ఆహార పదార్థాలనుగాని లేక వ్యవసాయ పరికరాలనుగాని డెన్మార్కు నుండి కొనుక్కోవచ్చును. ఈఅప్పు లను 1971నుండి 98లోగా తీర్చాలి.

20-5-66 శుక్రవారం

మధ్యాహ్నం 12-30కు గొప్ప విడుదల

మామూలు ఆటలలో

విజయవంతంగా నడుస్తున్న కేంద్రాలు:

బొంబాయి	—	15 వ వారం
మద్రాసు	—	7 వ వారం
బెంగుళూరు	—	6 వ వారం
ఢిల్లీ	—	8 వ వారం

ఇంకా ప్రేక్షకులు తండోపతండాలుగా వచ్చుచున్నారు.

పూర్వపు సాహసోపేత చిత్రాలకన్న ఏడు వర్ణాయణములు మిన్నయైన పర్సెంట్ 077. శాంతిపాలకులై అణ్వస్త్రాల బాధితులకు గానుటలో నిమగ్నులైనారు.

ఏజంట్ 077.

మిషన్ బ్లడీ మారీ!

(పరోక్షనులను మాత్రమే) టెక్నికలర్-టెక్నిస్కోప్)

తా॥ కెన్ క్లర్క్, హెల్గా లైన్, ఫిలిప్ హెర్సెంట్, మిట్సౌకో, మరియు తి.

దర్శకత్వం: టెరెన్స్ హాతావే

లిబర్టీ-హైదరాబాద్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

మెసర్స్: ధనలక్ష్మి పిక్చర్స్ ద్వారా

మెసర్స్: హేమా ఫిలిమ్ ఎక్స్ఛేంజి (బెంగుళూరు) రిలీజ్

నేడే ఉదయం 11-00 గంటల ఆటతో ప్రారంభం



దీపక్ - హైదరాబాద్ ★ నటరాజ్ - నికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 11-00, 2-15, 6-00, 9-30

శుక్ర, శని, ఆది వారము రోజూ 4 ఆటలు: 11 00, 2-15, 6-00, 9 30 | అడ్వాన్సు బుకింగ్ ఆటల సమయములో కలదు

మరియు మార్కండేయ- వరంగల్ మోహన్- నిజామాబాద్ సుందర్- ఖమ్మంమెట్టు